


# నవభూమి

జిల్లా అనుబంధం

18 జూన్ ,2025 బుధవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు..

# సమష్టి కృషి అవసరం

- సివిల్ సప్లయీస్ డైరెక్టర్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ ముజమ్మిల్ ఖాన్
- పూర్వ కలెక్టర్‌కు ఘన వీడ్కోలు పలికిన ఖమ్మం జిల్లా అధికారులు

**ఖమ్మం-నవభూమిబ్యూరో:** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూ జిల్లాను అన్నింటా అగ్రభాగాన నిలిపేందుకు సమష్టి కృషి అవసరమని ఖమ్మం కలెక్టర్‌గా పనిచేసి సివిల్ సప్లయీస్ డైరెక్టర్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బదిలీపై హైదరాబాద్ వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్‌కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టరేట్‌కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్‌కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ కేడెట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లాలో కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం బదిలీపై వెళు_న్న ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నేల చాలా పవిత్రమైనదని, ఇక్కడ పని చేయడం వల్ల చాలా సంతృప్తి లభించిందన్నారు. వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను జిల్లా ప్రజలకు అందించామన్నారు.

ప్రజలు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో కలెక్టర్‌గా పనిచేసిన 12 నెలల కాలంలో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రజలకు సేవచేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికార యంత్రాంగం ఎంతో ఉత్సాహంగా పని చేసిందన్నారు. తర్వాత ముజమ్మిల్ ఖాన్ సమయంలో జరిగిన కార్యక్రమాలపై రూపొందించిన ఏవీని ప్రదర్శించారు. ముజమ్మిల్ ఖాన్‌ను వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, మండల అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్, జడ్పీ సీఈవో దీక్షారైనా, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్ ఖాన్ తనదైన

# ప్రత్యేకతను చాటారు

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా సుమారు ఏడాది కాలం పాటు విధులు నిర్వర్తించిన ముజమ్మిల్ ఖాన్ పాలనలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ముజమ్మిల్ ఖాన్ ను ఖమ్మంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డి మంగళవారం కలిసి ఆయన సేవలను కొనియాడుతూ బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి బదిలీ అయ్యేంత వరకు నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని



ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# పటిష్ట చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పాట్స్ గుర్తించండి



**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలసి రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ నెల చివరి నాటికి రహదారులపై ఉన్న గుంతలు అన్ని పూడ్చాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు,హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రామవరం ట్రామా కేర్ కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం లో సిపిఆర్ మానిక్యూర్ కిట్లు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు,జీబ్రాలైన్లు,స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్లలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజార్, చిన్న బజార్ ప్రాంతాలలో పార్కింగ్ కొరకు అనువైన స్థలాన్ని గుర్తించాలని,ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రహదారి భద్రతపై రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పాల్గొన్నారు.



# అశ్వారావుపేట కాంప్లెక్సులో సమ్మిళిత విద్యాదినోత్సవం





**అశ్వారావుపేట టౌన్ జూన్ 17 నవభూమి:** బడిబాటలో భాగంగా అశావరావుపేట కాంప్లెక్సు పరిధిలోని పలుపాఠశాలల్లో సమ్మిళిత విద్యాదినోత్సవం, బాలికా విద్యాదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రారంభించిన కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక బోధన జరుగుతుందని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించిందని వీరి ద్వారా ప్రత్యేకఅవసరాలు కలిగిన పిల్లలను బడిలో చేర్పించామని తెలిపారు. అదేవిధంగా బాలికా విద్యాదినోత్సవాన్ని పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం బాలికా విద్యాభివృద్ధికొరకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందని బాలికలు సాధికారికతను సాధించాలని ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. బాలికలందరికి వారు ఆరోగ్యపరంగా , సమాజపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించివివరించారు. ఈ కార్యక్రమంలో బాలికా సాధికారికత కమిటి కన్వీనర్ పర్వీన్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు రాంమ్మోహన్, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ భార్గవ - మైత్రి షోరూమ్స్, రెడ్డి సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో

## స్విమ్మింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్ధికీ సన్మానం





**మణుగూరు జూన్ 17 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ లో జరిగిన అండర్ 14 స్విమ్మింగ్ పోటీలో మణుగూరు కు చెందిన పాలది వివేక్ తండ్రి అప్పారావు కు శ్రీ భార్గవ ఆటో మొబైల్స్ విజయ భాస్కర్ రెడ్డి, మైత్రి హెూండా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నెల రోజులలో కోచ్ లు పాండురంగరావు, సందీప్ ఆధ్వర్యంలో మెడల్స్ సాధించటం మణుగూరు కు చాలా గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సామా శ్రీనివాస రెడ్డి, రావుల పల్లి రామ్మూర్తి, వడ్డాణం రమేష్, ఆలేటి అశోక్ రెడ్డి, రెడ్డెమ్ శంకర్ రెడ్డి, రమేష్, కోటేశ్వరి, క్రాంతి షోరూం సిబ్బంది పాల్గొన్నారు



# వందేళ్ల ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

- గ్రామీణ ప్రజల సమస్యలపై స్పందించేది సిపిఐనే
- గ్రామశాఖల మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** వందేళ్ల సుదీర్ఘ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండలంలోని ఉమ్మడి సీతారాంపురం, వేపలగడ్డ, లాలుతాడా పంచాయతీల పరిధిలోని 14 గ్రామాల మహాసభ సోమవారం రాత్రి జరిగింది. మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కరంకోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తోందని, ప్రజలకు సేవలందిస్తున్న ఫలితంగానే గ్రామాల్లో సిపిఐని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. పోడు భూములకు పట్టాలు, సంక్షేమ పథకాల అమలుకోసం సిపిఐ నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయిలో రైతులకు రైతు భరోసా అందించాలని, వరికి రావాల్సిన బోనస్ క్వింటాకు రూ.5వేలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, నూనావత్ గోవిందు, దారావత్ శ్రీను, బానోత్ నెహ్రూ, సాపావట్ రవి, జర్పుల ఉపేందర్, నూనావత్ చింటూ, బోడ రాములు, గుగులోత్ శ్రీను, సంపత్, బానోత్ పరుశరాం, శాపావత్ వినోద్, భీమా, నర్సింహా, భిక్కులాల్, బానోత్ రమేష్, మోహన్, బానోత్ బురో, సురేష్, మంగీలాల్, ఆదినారాయణ, యాకూబ్, ముత్తయ్య, బాలకృష్ణ, శంకర్, హరి, చిన్న, జగన్ మోహన్ దాస్, నూనావత్ రమేష్, లకావత్ కిషన్, శరత్ చంద్, బాలు, బోధ రాము, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయండి

- గురుకుల కార్యదర్శి షఫివుల్లాను కలిసిన యాకూబ్ పాషా



**పాల్వంచ జూన్ 17 నవభూమి ప్రతినిది:** రాష్ట్రంలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా మైనారిటీ గురుకులాల కార్యదర్శి బి.షఫీవుల్లాను హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో సుమారు 10,000 మంది విద్యార్థులు ప్రతి ఏటా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసి బయటికి వెళ్తున్నారని, మైనారిటీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు లేనందున అనేక మంది విద్యార్ధులు గత ఐదేళ్లుగా ఇంటర్ తర్వాత చదువులతోనే స్వస్తి పలుకుతున్నారన్నారు.యస్సీ, యస్టీ, బీసీలకు రాష్ట్ర వ్యాప్తంగా 79 గురుకుల డిగ్రీ కళాశాలలున్నాయని, మైనారిటీలకు మాత్రం ఒక్క కళాశాల కూడా లేదన్నారు. దీని కారణంగా గురుకులాలో ఇంటర్ వరకు చదివిన విధ్యార్థులు ఉన్నత విధ్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కావున బాల, బాలికల కొరకు వేర్వేరుగా ఉమ్మడి జిల్లాలలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. స్పందించిన గురుకులాల కార్యదర్శి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లీం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి.ఫారూఖ్,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి

- అమ్మమాట - అంగన్వాడిబాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని చిన్నారులకు పుస్తకాలు,బ్యాగుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్







**పాల్వంచ జూన్ 17 నవభూమి ప్రతినిది:** పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలల లోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట %-% అంగన్వాడి బాట కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దబడి జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రమైన విధంగా అందిస్తున్నమన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అనుభవజ్ఞులైన టీచర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, వారు చిన్నారుల మానసిక, భౌతిక అభివృద్ధికి తగిన తరగతులు నిర్వహిస్తున్నారని వివరించారు. తల్లిదండ్రులందరు చిన్నారులను ఖరీదైన ప్రైవేటు పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోసుకోవడం అవసరం లేదు అని, అంగన్వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉంది. ముందు అంగన్వాడీలలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. ఇవే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయోవృత్తుల దివ్యంగుల శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ఐసిడిఎస్ పిడి, సిడిపిఓ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు కోసం
# ఐక్యంగా ఉద్యమిద్దాం
### ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య



**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** రవాణారంగలో పనిచేస్తున్న కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటుకోసం కేంద్రంపై పోరాడాలాలి ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో సోమవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా పట్టణంలోని పలు అడ్డాలకు చెందిన 30 మంది కార్మికులు రామ్మూర్తి, సమ్మయ్య, రవి, రమేష్, వెంకటేష్, ప్రసాద్ తదితరుల నేతృత్వంలో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్లో చేరారు. వీరికి యూనియన్ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు సౌకర్యంతో రాష్ట్ర వ్యాపితంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులకు గురి అవుతున్నారని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆటో కార్మికులకు ఈ చలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, నాయకులు బత్తుల సత్యనారాయణ, మర్రి కృష్ణ, ఆఫ్జల్, పాషా, ఆరేల్లి శ్రీను, బాబు జానీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం అళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగారం, పెద్ద వెంకటాపురం గుత్తి కోయ గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రొగ్రామ్ ను నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు.తెలియని వ్యక్తులు గ్రామాలలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని టేకులపల్లి సిఐ సురేష్ సింగారం, వెంకటాపురం గుత్తికోయ గ్రామస్తులకు సూచించారు. ఇటీవల వరుస ఎదురు కాల్పులు, అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు, మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని తెలిపారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని,క్రీడల్లో రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై ఎం.సోమేశ్వర్, టీజీఎస్పి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుపేద మహిళకు నేస్తం ఆర్థిక సహాయం

**బూర్గంపాడు జూన్ 17 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగినేని ప్రోలు గ్రామానికి చెందిన వలదాసు వెంకటమ్మ , వయస్సు 45 సంవత్సరాలకు రూ.10,000 అర్థిక సహాయం అందించడం జరిగింది. ఈమె భర్త సోమయ్య తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరూ ఆడ పిల్లలు, ఇద్దరికి పెళ్లి చేయడంతో వారి బాధ్యత తీరిపోయిందని సంతోషంగా ఉన్నా వారి కుటుంబంలో వెంకటమ్మ అనారోగ్య పరిస్థితి వారిని ఆర్థికంగా, మానసికంగా తీవ్ర మనస్థాపం కు గురి చేసింది. రెండు సంవత్సరాల క్రితం గర్భాశయం ఆపరేషన్ చేయించగా ఆ వెంటనే మరల కడుపులో గడ్డ ఉందని ఆపరేషన్ చేయడం జరిగింది. మరల వెంటనే డెంగ్యూ జ్వరం వచ్చి క్రానిక్ ఇన్ఫ్లమేటరీ డిమైలినేటింగ్ పాలిన్యూరోపతి (సీఐడీపీ) అనే వైరస్ వ్యాప్తి చెంది శరీరం మొత్తం పూర్తిగా చలనం కోల్పోవడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు హాస్పిటల్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ప్రతి నెల ఆమెకు సుమారుగా రూ.20,000 ఖరీదు చేసే ఇంజెక్షన్ చేయించాలి. ఇప్పటి వరకు 15 నెలలపాటు చేయించగా ఇంకా 6 నెలల పాటు చేయించాలని వైద్యులు చెప్పడంతో, ఆమె భర్త సోమయ్య ఆర్థికంగా ఇబ్బంది పడుతూ తెలిసిన వారి దగ్గర సహాయం కోరుతూ వెంకటమ్మ కు వైద్యం చేయిస్తూ వస్తున్నాడు. క్రమంగా ఆమె ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగు పడటంతో ఒక వైపు సంతోషం వ్యక్తం చేస్తున్నా కానీ మరొక వైపు ఆమెకు ఇంకా వైద్యం చేయించే స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారు.తన పనిచేస్తే



వచ్చే సంపాదన తో మెరుగైన వైద్యం చేయించే స్థోమత లేక దాతలు సహాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ నేపద్యంలో నేస్తం ట్రస్ట్ గురించి తెలుసుకున్నా సోమయ్య, ఫోన్ చేసి ట్రస్ట్ ను సంప్రదించడంతో వెంటనే ఈ రోజు వారి ఇంటి వద్దకు వెళ్ళి వెంకటమ్మ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, ఆమె వైద్యం కోసం నేస్తం ట్రస్ట్ నుండి రూ.10,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి, వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, గౌరవ అధ్యక్షులు సంకా సురేష్, సభ్యులు కైపు రమేష్ రెడ్డి, డి బాల నారాయణరెడ్డి, ఆవుల శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

### టిడిపిని విమర్శించి బిఆర్ఎస్
# అధికారం కోల్పోయింది:జాస్తి

◆ **రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ విమర్శలు**

**కల్లూరు, నవభూమి, జూన్ 17:** గత ఎన్నికలలో టిడిపి కూటమిని విమర్శించి తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకలిందని టిడిపి జిల్లా నాయకులు జాస్తి శ్రీనివాసరావు అన్నారు. కల్లూరు లో మంగళవారం టిడిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి మహాకూటమి బలపడుతుందని ఓర్వలేక బిఆర్ఎస్ అగ్రనేతలు ఇటీవల కాలంలో టిడిపి పై దుష్ప్రచారానికి దిగారని టిడిపి పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. కాకర్ల రంగారావు, మండల కమిటీ అధ్యక్షుడు పోట్రు శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణలో ఏర్పడిన బిఆర్ఎస్ పార్టీ, సిద్ధాంతాలను పక్కనపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబంలోని వారే పదవులు అనుభవించారని టిడిపి నాయకులు అన్నారు.ఏపీ ఉమ్మడి రాష్ట్రంలోనే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ ,చంద్రబాబు నాయుడులు తెలంగాణ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఎన్టీఆర్ పాలనలో ఏపీ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆంధ్ర , తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలను అన్ని రంగాల్లో సమాన అభివృద్ధి చేయగా, చంద్రబాబు పాలనలో హైదరాబాదులో హైటెక్ సిటీ పేరుతో సాఫ్ట్వేర్ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. సముద్రం పాలయ్యే గోదావరి మిగులు జలాలతో పోలవరం టు బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుంటే తెలంగాణలో బి ఆర్ఎస్ ,కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం వారి అజ్ఞానానికి నిదర్శనమని టిడిపి నాయకులు విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నాసిరకంగా నిర్మించి భారీ కుంభకోణం కు పాల్పడి ప్రజాధనం దోచుకున్నారని వారు ఆరోపించారు.దేశంలో ధనిక రాష్ట్రంగా



పేరుందిన తెలంగాణను బి ఆర్ఎస్ పాలకులు సంపదను దోచుకుని అప్పుల రాష్ట్రంగా తయారు చేసిన ఘనత వారిదే అన్నారు. టిడిపి మద్దతుతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని గుర్తెరిగి చంద్రబాబును విమర్శించే ముందు ఆలోచించాలని సలహా ఇచ్చారు.ఏపీలో గోదావరి మిగులు జలాలతో చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం చెప్పడం తగదన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి మహాకూటమి ప్రభుత్వం అధికారంలో రాబోతుందని సర్వేలు చెబుతున్నాయని, అది ఓర్వలేక రాజకీయ లబ్ధి కోసం బి ఆర్ఎస్ నాయకులు టిడిపి పై అవాస్తవం ప్రచారం చేయటం జరుగుతుందన్నారు. తెలంగాణలో టిడిపి ప్రభుత్వం ఉండగా నాటి ముఖ్యమంత్రులు ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడులు చేసిన అభివృద్ధిపై ప్రజల్లోకి బహిరంగ చర్చకు వెళ్దామని వారు సవాల్ చేశారు. ఇప్పటికైనా బి ఆర్ఎస్ ,కాంగ్రెస్ నాయకులు తమ అధినేత చంద్రబాబు నాయుడు పై విమర్శలు మానుకోవాలని హితవు చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు కట్టా గోపాల్ రావు, బానోతు చిట్టిబాబు, ఏడుకొండలు, దూపకుంట్ల మురళి, విజయదాసు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోపవరం,బంజర కండ్రిక గ్రామాలలో రైతు సదస్సులు

**ఎర్రపాలెం,నవభూమి,జూన్17:** మండలం లోని రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం రైతు సదస్సులు నిర్వహిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద అన్నారు.మండల పరిధిలోని పెద్ద గోపవరం కండ్రిక బంజర గ్రామాల్లో మంగళవారంరెవెన్యూ సదస్సు లు నిర్వహించి రైతులనుండి దరఖాస్తులు స్వీకరించారు.తహసిల్దార్ ఉషా శారద మాట్లాడుతూమండలంలో రైతులకుఉన్న అన్ని సమస్యలు భూభారతి చట్టంలో పరిష్కరించేందుకు రైతుసదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను రైతుల ద్వారా తెలుసుకొని,దరఖాస్తులు స్వీకరించిసమస్యలనుపరిష్కరించే విధం గా కృషిచేస్తామనితెలిపారు.పెద్దగోపవరం రైతు సదస్సులో120 దరఖాస్తులు,కండ్రిక, బంజర గ్రామాల్లో 67 దరఖాస్తులు అంది నట్లుఅధికారులుతెలిపారు.ఈకార్యక్రమం లో ఆర్ఐలు ఎస్ రవికుమార్,బి రాజశేఖ ర్,ఏఎస్ఓ జాన్ దర్గా సాహెబ్,యుడిసి శిరీష,నరేష్,చందు,వరలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది,మూడు గ్రామాల రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన కలెక్టర్

### కలెక్టర్‌ను సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ జూన్ 17 నవభూమి ప్రతినిది:** భద్రాద్రి జిల్లా కలెక్టర్ గా జితే ష్ వి పాటిల్ అన్నీ వర్గాల ప్రజల మన్ననలు పొందారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా సంవత్సరం పూర్తి అయినా సందర్బంగా కొత్వాల కలెక్టర్ ను శాలువా కప్పి సన్మానించి, అభినందించారు. అంగన్వాడీ వారోత్సవాలు సందర్బంగా పాత పాల్వంచ వచ్చిన కలెక్టర్ ను కలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తున్న కలెక్టర్ అభినందనీయులని, జిల్లా అధికార యంత్రాంగం కూడా కలెక్టర్ కు సంపూర్ణంగా సహకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, వాసుమల్ల సుందర్ రావు, అలెక్స్ పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**గార్ల, నవభూమి, జూన్ 17:** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన గార్ల మండలం తిర్లాపురం గ్రామంలో మంగళవారం జరిగింది. గార్ల పోలీసుల కథనం ప్రకారం తిర్లాపురం గ్రామానికి చెందిన మాలోతు శ్రీను (46) భార్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో చికిత్స కోసం పలు ఆసుపత్రి ల్లో చూపించిన నయం కాకపోవడం, ఇందు కోసం అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక పోవడం తో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి వేలాడదీసిన ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుడు శ్రీను అన్న మాలోతు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రియాజ్ పాష తెలిపారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, నవభూమి, జూన్ 17:** సున్న నుంచి ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీల ద్వారా అక్షరాస్యులను చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంపూర్ణ పిల్లల తల్లి తండ్రులను కోరారు. ఐసిడిఎస్ డోర్నకల్ ప్రాజెక్టు పరిధిలోని గార్ల మండలం శేరిపురం గ్రామపంచాయతీ లోని దుబ్బ తండా, మర్రి గూడెం, చవిటితండా,శేరిపురం అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం అమ్మమాట– అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని అంగన్వాడి కేంద్రాలకు తీసుకొని రావాలని కోరారు. ఈ అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు నాగమణి, స్వరూప, గీతా, మీనా బాయి, తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- ◆ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- ◆ జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసిలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం ఎస్పి రోహిత్ రాజుతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి,మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం,ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించిన, రవాణా చేసిన పిడి యాక్ట్ నమోదు చేస్తాం: ఎస్పీ రోహిత్ రాజు మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా రవాణా చేసిన పీడి యాక్ట్ నమోదు చేస్తామని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,500 కేజీల గంజాయిని సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. జిల్లాకు ఒరిస్సా నుండి వయా సీలేరు ద్వారా అటవీ ప్రాంతం నుండి గంజాయి రవాణా నియంత్రించేందుకు భద్రాచలం చెక్ పోస్ట్ ద్వారా 24 గంటల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి గంజాయి రవాణా ను అడ్డుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మాదకద్రవ్యాలు గుర్తించేందుకు రెండు నార్కోటిక్ డాగ్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. దానికి గాను రాష్ట్రస్థాయిలో అవార్డు కూడా అందుకున్నామన్నారు. ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్పీ వివరించారు. మాదకద్రవ్య ల వినియోగం పట్ల విద్యార్థులకు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వాటి వినియోగం వల్ల పడే శిక్షల గురించి తెలపాలని అధికారులకు సూచించారు. పాఠశాల లో పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగాన్ని అడ్డుకునేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలంలో డి ఎడిక్షన్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకువచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ సింగ్, ఎక్సైజ్ సూపర్ టెంట్ జానయ్య, ఇల్లందు డి ఎస్పీ రమణమూర్తి, కొత్తగూడెం ఆర్టిఓ వెంకట రమణ, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు,పాల్గొన్నారు.

# సింగరేణి బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ◆ మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలి ◆ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ◆ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలి ◆ సింగరేణి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం



**కొత్తగూడెం:జూన్ 17 నవభూమి ప్రతినిధి:** 45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని సింగరేణి జిఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియా లది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ కుఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. . సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల సమక్షేమం ఆచరణ దిశగా సర్వే చేసిన అధికారులు





**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 17** గిరిజనుల సంక్షేమం ఆచరణ దిశగా కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా 700 కు పైగా ఉన్నటువంటి గిరిజన తెగలు యొక్క కలలు సాధికారిత కోసం ఖమ్మం జిల్లా నందు ఎంపిక కాబడిన ఆరు మండలాలల నుండి మన తిరుమాలాయపాలెం నందు సుద్దవాగుతండా, సోలిపురం, లక్ష్మీదేవిపల్లి, హైదరసాయిపేట, గిరిజన గ్రామాలుగా ఎంపిక అయినందున ఈరోజు సుద్దవాగుతండ నందు సర్వే కార్యక్రమం ప్రారంభం అయినది.ఈ సర్వే నందు శ్రీ సిలార్ సాహెబ్ ఎంపీడీఓ గారు, శ్రీ ఖలీల్, %ూజు =ఔా% గారు, శ్రీమతి లక్ష్మి %×జణూ% సూపరవైజర్ గారు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ గారు, %ూచీవీ%, ఆశ, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.అందరికి ఆధార్ కార్డులు, ఆయుష్మాన్భవ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందినవా లేవా, అందరికి విధ్యుత్ సౌకర్యం ఉన్నదా లేదా, అందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయా లేవా అను తదితర అంశాలు పరిశీలించారు

# డిజిఎం వెంకటమోహన్ రావుకు టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సన్మానం



**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఏరియా డిజిఎం పర్సనల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించిన వెంకట మోహన్ రావుని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,సెంట్రల్ కమిటీ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీ అశోక్ తిరుపతయ్య పిట్ సెక్రటరీలు ఆంజనేయులు జి ఎస్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గణేష్, రాజ్ కుమార్ తదితర టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణి

**కారేపల్లి,నవభూమి, జూన్17:** కారేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణిని మంగళవారం చేపట్టారు. మండల వనరుల కేంద్రంలో ఎంఈవో దుగ్గిరాల జయరాజు చేతుల మీదిగా పాఠశాలలకు కావల్సిన నోట్ పుస్తకాలను ఆయా పాఠశాలలో హెచ్ఎంలకు అందజేశారు. 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రం నుండి మండలానికి 4864 నోట్ పుస్తకాలు వచ్చాయని ఎంఈవో తెలిపారు. వీటిని సింగరేణి మండలం లోని 59 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ మోతిలాల్, స్ట్రాంగ్ టీచర్ ఎల్.లక్ష్మణ్, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.



## గోదావరి వరదల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి




కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో గోదావరి వరదలపై ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రతి అధికారి వాహనంలో లైఫ్ జాకెట్లు, టార్చి లైటు, తాడు, హ్యాండ్ మైకు, అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్ళు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న మూడు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు.అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు గేట్లు ఎత్తు సమయంలో ప్రభావిత ప్రాంతాలకు ముందస్తుగా తెలియజేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. వైద్య శాఖ 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని,సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో పశువులు ప్రమాదాలకు గురి కాకుండా వాటిని పెద్ద తాడుతో కట్టివేసించాలని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశు భ్ర పరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు వాటి యొక్క గేట్ల మరమ్మత్తులను తక్షణమే పూర్తి చేయాలని, వాటి యొక్క పనితీరును పరిశీలించి నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్మయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. 73 అడుగులు గోదావరి వరదలు వచ్చినప్పటికీ ఎదుర్కొనే విధంగా అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ అధికారులు తమ పరిధిలోని లోవర్ బ్రిడ్జిలను గుర్తించి ప్రణాళికలు అందించాలని ఆదేశించారు. అన్ని లో లెవెల్ బ్రిడ్జిలు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 15 లోపు తూర్పాక హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పరిధిలోని మంజూరు అయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నీటిపారుదల శాఖ అధికారులు కెనాల్, ప్రాజెక్టుల వద్ద సుబాబులు,సిస్సు మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. అధికారులందరూ కార్య స్థానం విడిచి వెళ్లరాదని క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.అనంతరం ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ ధర్తీధన్ భాగీదారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులకు ఆధార్ కార్డ్ నమోదులు మరియు నవీకరణలు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ జారీ, జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు తెరవడం, పీఎం-కిసాన్ యోజన నమోదులు, పెన్షన్ పథకాల నమోదులు, స్కాలర్షిప్లు, బీమా పథకాలు, నైపుణ్య శిక్షణ, జీవనోపాధి కార్యక్రమాల నమోదు వంటి కీలకమైన ప్రభుత్వ సేవలను పొందేందుకు గ్రామం, నివాస శిబిరాలను 15 రోజులపాటు నిర్వహించాలన్నారు. ఈ శిబిరాల ద్వారా అర్హత కలిగిన ఏ ఒక్క గిరిజన కుటుంబాన్ని వదిలిపెట్టకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రోస్టర్ రిజిస్టర్ తనిఖీ





**కొత్తగూడెం జూన్ 17 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని ఈఈ సెల్ లో మంగళవారం సింగరేణి ఎస్సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, వారి సభ్యుల బృందం సింగరేణి సంస్థ లోని ఎస్సి అధికారుల (ఈఈ సెల్) పదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు మాట్లాడుతూ సింగరేణి ఎస్సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ మరియు వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి చీఫ్ లైసన్ ఆఫీసర్, మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, ఎస్సి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వేంకటేశ్వర రావు,జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, కార్పోరేట్ ఎస్సి లైసన్ ఆఫీసర్ అసోసియేషన్ జి.మాలకొండయ్య, జాయింట్ సెక్రటరీ కే.తిరుపతి, పర్సనల్ మేనేజర్ వై.ప్రభాకర్ రావు, డివై.పిఎం లు బి.గట్టు స్వామి, కే.సంతోష్, సీనియర్ పిఓ గౌస్ పాష కమిటీ సభ్యులు పి.అంకుష్, బి.విజేందర్, సిహెచ్.నాగరాజు, ఎం.రవి కుమార్,డి.ప్రవీణ్ కుమార్,ఎం.మధు కృష్ణ, ఏ.రాంచందర్, ఈఈ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు మరోసారిమోసం చేయవద్దు

## పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా, రుణమాఫీ విడుదల చేయాలి - సీపీఐ(ఎం)

**కారేపల్లి,నవభూమి,జూన్17:** రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించారని, స్థానిక ఎన్నికల కోసం మరోసారి మోసం చేయవద్దని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కారేపల్లిలో జరిగినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అధికారం చేపట్టిన వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి 18 నెలలు గడిచిన హామీలు అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ మధ్యతో నిలిపారని, రైతు భరోసా నాల్గెకరాల లోపే వేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంపికలో ఇందిరమ్మ కమిటీల పెత్తనంతో అబాసుపాలవుతుందన్నారు. ఇందిరమ్మ అత్మీయ భరోసా, కళ్యాణలక్ష్మి తులం బంగారం కు అతిగతీ లేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల రానున్న తరుణంలో హామీల అమలంటూ సాగదీత ధోరణి చేయవద్దన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండిరగ్‌లో ఉంచిన రైతు భరోసా మొత్తం ఒకేసారి విడుదల చేయాలని, రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల్ని ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. ప్రజలు నమ్మేలా హామీలు వెంటనే అమలు చేసి ఓట్ల కోసం ప్రజాక్షేత్రంలోకి రావాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, కే.ఉమావతి, సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్యంతో ప్రశంసలు

# పొందుతున్న డాక్టర్ విజయ్ కుమార్

- డాక్టర్ విజయ్ కుమార్ మాకు అందుబాటులో ఉండి మా అదృష్టం
- డాక్టర్ విజయకుమార్
- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి ప్రజలు వినియోగించుకోవాలి






**అశ్వారావుపేట టౌన్ జూన్ 17 నవభూమి:** స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ఈ మధ్యకాలంలో అనేక కఠినమైన కేసులను కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరిష్కరించామని ప్రజలందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ విజయకుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఈ మధ్య కాలంలో ఆస్పత్రిలో జరిగిన కొన్ని వైద్య సేవల గురించి వారు మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి సి హెచ్ ఎస్ రవిబాబు ల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చడం జరిగిందని, ప్రజలందరూ కూడా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు పోగొట్టుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కొన్ని వైద్య సేవల గురించి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 14 సంవత్సరాల బాలిక క్లోరో ఫైరిపాస్ పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా ఆంధ్రాలో ఒక ఆసుపత్రి వారు ఏలూరుకు రిఫర్ చేశారు. కానీ వారు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందనే భావంతో, నమ్మకంతో ఇక్కడికి రాగా వారికి మెరుగైన వైద్య సేవలు అందించి కేవలం నాలుగు రోజుల్లోనే డిశ్చార్జ్ చేసి పంపించామన్నారు. అశ్వారావుపేట పేరాయిగూడెంకు చెందిన వ్యక్తి 30 గ్రాముల గడ్డి మందు తాగి హాస్పిటల్ కి రాగా రిస్క్ తీసుకొని మెరుగైన వైద్యం అందించి ఎనిమిది రోజుల్లో డిశ్చార్జ్ చేశామన్నారు. ఈ మధ్య కాలంలోనే 13 సంవత్సరాల బాలుడు, 65 సంవత్సరాల వృద్ధుడు హిమోగ్లోబిన్ ఐదు, ఆరు, రక్త కణాలు 20 వేలు, కామెర్లు 8.0, బ్రెయిన్ మలేరియాతో కోమా స్టేజిలో హాస్పిటల్ లో చేరగా హాస్పటల్ సిబ్బంది డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యం చేశామని, వారు కోలుకొని డిశ్చార్జ్ కి రెడీగా ఉన్నారన్నారు. గతంలో కూడా గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఇద్దరినీ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందించి ఒకరు సంవత్సర కాలంగా మరొకరు ఎనిమిది నెలలుగా, పూర్తి ఆరోగ్యంతో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ప్రజలందరూ కూడా ప్రభుత్వ హాస్పిటల్ లో అందించే మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా మలేరియా డెంగూ జ్వరాలను కలుగజేసే దోమల నివారణలో ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని, దాంతో అనేక సీజనల్ వ్యాధుల నుండి బయటపడవచ్చుని, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని తెలియజేశారు. యువత కూడా మత్తు పదార్థాలు మద్యం, గంజాయి హానికర పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత భవిష్యత్తు కోసం కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి కోసం పాటుపడాలని సూచించారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 30 పడకలుగా ఉన్న అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశారని, వంద పడక ఆసుపత్రి భవన నిర్మాణం కూడా జరుగుతుందని, భవిష్యత్తులో పరిసర ప్రాంత ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వారు తెలిపారు. ఇప్పటికే సరిపడా సిబ్బంది, డాక్టర్లు సేవలందిస్తున్నారని, రక్త పరీక్ష కేంద్రం కూడా నూతన టెక్నాలజీతో అందుబాటులో ఉందని ఈ సేవలను పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయకుమార్ ప్రజలకు తెలిపారు. అదేవిధంగా వివిధ రకాల కారణాలతో హాస్పటల్ కు వచ్చిన పరిసర ప్రాంత ప్రజలు అలాంటి ఇబ్బందికర పరిస్థితి అయినా వైద్యం అందించి పూర్తిగా కోరుకునే విధంగా చేయడం మాకు ఎంతో సంతోషకరమని ఇటువంటి డాక్టర్ అందుబాటులో ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ధైర్యంగా ఉంటారు అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో

# సిపిఎం పార్టీ సత్తా చాటాలి

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్17:** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణపై కసరత్తుప్రారంభించిందని త్వరలో ఎన్నికలు నిర్వహించే సూచనలు కనిపిస్తు న్నాయని కార్యకర్తలు,నాయకులు గ్రామా లలో పేరుకుపోయినన సమస్యలను గుర్తించి వాటిపైపోరాటాలునిర్వహించాలని స్థానిక సంస్థలఎన్నికలలో సత్తాచాటాలని మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంఎర్రుపాలెంరామిశెట్టి పుల్లయ్య భవనము నందు నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీలో అమలు పరుస్తానన్న ఆరు గ్యారెంటీల అమలు కొరకు,గ్రామాలలో అపరిస్కృతంగా ఉన్న ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వంపూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు.సిపిఎం కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి పనిచేయాలని అన్నారు.పోరాటాలు చేయకుండా ఏమీ సాధించలేమని వర్గ పోరాటాల ద్వారానే సమస్యలుపరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంస్థానికసంస్థలఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతుభరోసాను రైతుల అకౌంట్ లో జమ చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభు త్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు.జూలై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీసభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,మండల కమిటీ సభ్యులు సగుర్తిసంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు,షేక్ లాల,దూదిగంబసవయ్య,జార్జిటెన్నిషన్,నాగులవంచ వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 17:** మండల పరిధిలోనిసఖినవీడు గ్రామానికి చెందిన అల్లు దేవదాస్ కి ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరైన చెక్ ను మంగళ వారం వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు.మండలకాంగ్రెస్పార్టీ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో వారి కుమారుడు అల్లువంశీకి మండల కాంగ్రెస్ అధ్యక్షులు.వేమిరెడ్డిసుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు సఖినవీడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుపులేటి వెంకటనారాయణల సమక్షం లో చెక్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల వైద్య సేవలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వంఅందించే సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరెడ్డి,రాజీవ్ గాంధీ,అనుమోలు వెంకట కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు,నాగిరెడ్డి,దేవరకొండ శ్రీను,జి బాబురావు,తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌదా కంపెనీ ఉద్యోగ నియామకాల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి



**రామవరం, -నవభూమి:** గత నాలుగు రోజులుగా కొత్తగూడెంలో సింగరేణి ఓసి లో ఉద్యోగాల పేరుతో సౌదా కంపెనీ నిర్వహిస్తున్న ఉద్యోగ నియామకాల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా డివైజిఎం పర్సనల్ మోహన్ రావు కు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ సంజీవ్, హైట్ శివ,జెట్టి మోహన్,రవి గౌడ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకుడు ఆల్బర్ట్, హెచ్ఎంఎస్ నాయకుడు గడపల్లి కృష్ణ ప్రసాద్, సీఐటీయూ భూక్యా రమేష్, ఐఎఫ్టీయూ నాయకుడు గౌని నాగేశ్వర్ రావు, బీఎంఎస్ రఘు ప్రసంగించారు. ఎన్నో ఏండ్లుగా సింగరేణి ఆనవాయితీ ప్రకారం కంపెనీ వారే ఇంటర్వ్యూలు, బయోడేటాలు తీసుకుని ఉద్యోగాలు ఇస్తారు కానీ, కొత్తగా వచ్చిన సౌదా కంపెనీ ప్రైవేట్ ఏజెన్సీ లాగా కొత్తగూడెంలో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగ పేరుతో నియామకాల ప్రక్రియ మొదలుపెట్టిందని, దీనిని తక్షణమే నిలిపివేయాలన్నారు.మొదటిగా సౌదా కంపెనీ ఆఫీస్ మేనేన్మెంట్కు వినతిపత్రం రూపంలో అన్ని కార్మిక సంఘాలు తెలియజేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. అందుకే నేడు సింగరేణి కొత్తగూడెం జీఎం కార్యాలయం ముందు డీవైజీఎంకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే ఈ సౌదా ఉద్యోగ నియామకాల ప్రక్రియను నిలిపివేయాలని వీటి వల్ల స్థానికంగా ఉంటున్న 600 కార్మిక కుటుంబాలు జీవన ఉపాధి కోల్పోతాయని తెలిపారు. సింగరేణి ఓసీ కోసం 600 కుటుంబాలు భూములను, ఇండ్లను, బతుకుతెరువును కోల్పోయి సింగరేణి లాభాలపేక్ష కోసం వారు నిర్వాసితులుగా మారారన్నారు.అన్ని కోల్పోయి జీవనోపాధితో ఆ ఓసీలలో బ్రతుకుతెరువు కొనసాగిస్తున్నారు కానీ నేడు సౌదా కంపెనీ రాష్ట్రవ్యాప్తంగా నోటిఫికేషన్ ప్రకటించడంతో ఇక్కడ ఉన్నటువంటి 600 స్థానిక కుటుంబాలు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. కావునా ఈ సౌదా నిర్వహిస్తున్న ఉద్యోగాల నియామకాల ప్రక్రియను నిలిపివేయాలని లేకపోతే దశల వారి ఆందోళన చేయాలసి వస్తుందని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు చిన్ని, వాసు, ఆంజనేయులు, రామ్ చందర్, యాకయ్య, అశోక్, నాగయ్య, శ్రీను, రవి, మాధవరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి నెలకొల్పాలి

### ◆ మైనారిటీస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన





**ఖమ్మం, నవభూమి జూన్ 17:** బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద గాజా, ఇరాన్ పై జరుపుతున్న మారణహోమాన్ని వెంటనే ఆపాలని, ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ శాంతియూత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ గాజా మరియు ఇరాన్ పై జరుపుతున్న మారణహోమాన్ని వెంటనే ఆపాలని, ఐక్యరాజ్యసమితి వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ తమ విజ్ఞప్తిని వ్యక్తపరిచారు. అగ్రరాజ్యమైన అమెరికా ఇజ్రాయిల్ ద్వారా పుష్పలంగా ఉన్న చమురు దేశాలపై తన ఆధిపత్యాన్ని చలాయించేందుకే యుద్ధం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యను పరిష్కరించుకునేందుకు ఐక్యరాజ్యసమితి ఎందుకు మధ్యవర్తిగా వివరించడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. యుద్ధం తీవ్ర రూపం దాలిస్తే దక్షిణ ఆసియా ఖండం పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేమని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశ ప్రభుత్వం ఈ విషయంపై అమెరికాతోనూ, ఐక్యరాజ్యసమితితో మాట్లాడి వెంటనే ప్రపంచశాంతి నెలకొల్పే విధంగా యుద్ధాన్ని ఆపేందుకు ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ అధ్యక్షుడు శంషాద్దీన్, మైనార్టీ నాయకులు సద్దాం షేక్, ఆసిఫ్, బురఖాన్, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మోసిన్, ఇలియాస్, మున్నా, చోటు, చంటి, సోహెల్, బాబి, ఫారుక్, ఫెరోజ్, కఫిల్, షకీన, సాజిద్, ఖాదర్, షేక్ గౌస్, ఆర్ఎంపి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్‌ను విచారించడమంటే..

# ప్రశ్నించే గొంతును నొక్కడమే

**ఖమ్మం -నవభూమి: :** 'ఫార్ములాఈ కార్ రేస్' అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులో రెండోసారి సోమవారం ఏసీబీ విచారణకు హాజరవుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పార్టీ శ్రేణులన్నీ అండగా నిలిచాయి. నైతిక ట్కస్థైర్యాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరాగా.. ఉమ్మం ఖమ్మం జిల్లా నుంచి కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన నివాసంలోనూ, పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్‌లోనూ కేటీఆర్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన తమ నేతపై రేవంత్ ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తూ కక్షసాధిస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు పెట్టి తమ నేత కేటీఆర్‌ను విచారించడమంటే ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గొంతును నొక్కివేయడమేనని అన్నారు. తమ నేతపై ఎంతటి నిందలు మోపినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వెరవబోమని తేల్చిచెప్పారు. తమ నేతకు సంపూర్ణ సంఘీభావం ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల మద్దతుతో ఎదిగిన



నాయకులను ఇలాంటి తప్పుడు కేసులు ఏమీ చేయలేవని తేల్చిచెప్పారు.ఉమ్మడి జిల్లా నుంచి భారీగా..ఏసీబీ విచారణకు హాజరవుతున్న కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతును తెలియజేసేందుకుబీ ఆయనకు అండగా నిలిచేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు వందల సంఖ్యలో సోమవారం హైదరాబాద్ వెళ్లారు. అక్కడ కేటీఆర్‌ను కలిసిన వారిలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, బానోతు హరిప్రియ, వనమా వెంకటేశ్వరరావు, ఖమ్మం జడ్పీ, డీసీసీబీ, భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్లు లింగాల కమల్‌రాజు, కూరాకుల నాగభూషణం, దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఇతర నేతలు బొమ్మెర రామ్మూర్తి, పగడాల నాగరాజు, బచ్చు విజయ్‌కుమార్, వలరాజు, జ్యోతిరెడ్డి తదితరులు ఉన్నారు.వద్దిరాజు ఇంట్లో శ్రేణులకు భోజనాలు..కేటీఆర్‌కు మద్దతు తెలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బంజారాహిల్స్‌లోని తన నివాసంలో భోజనం ఏర్పాటు చేశారు. తెలంగాణ భవన్‌కు, ఏసీబీ డైరెక్టరేట్‌కు దగ్గరలోనే వద్దిరాజు ఇల్లు ఉండడంతో శ్రేణులందరినీ తన ఇంటికి ఆహ్వానించి భోజనం సిద్ధం చేశారు.

# కార్పొరేట్ స్థాయిలో అంగన్‌వాడీల అభివృద్ధి

**భద్రాద్రి కొత్తగూడెం, -నవభూమి:** అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలలలో గల అంగన్‌వాడీ కేంద్రంలో "అమ్మ మాట %-% అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రంగా అందిస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులందరూ తమ చిన్నారులను ఖరీదైన ప్రైవేట్ పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోయాల్సిన అవసరం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ముందు అంగన్‌వాడీలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. ఇవే పిల్లల భవిష్యత్‌కు బలమైన పునాది అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మహిళా శిశు, వయో వృద్ధుల దివ్యాంగుల శాఖ అధికారి స్వర్ణలత లేనినా, ఐసిడిఎస్, సిడిపిఓ లక్ష్మి ప్రసన్న, సూపర్‌వైజర్లు రమాదేవి, కవిత, కమల. శారద, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పరిశ్రమల నిర్వహణపై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన




**కొత్తగూడెం -నవభూమి:** గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సీహెచ్ అనురాధ అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయంలో మహిళా సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్ అఫ్ ఇండియా ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న రైసింగ్ అండ్ యాక్సలెరేటింగ్ ఎంఎస్‌ఎంఈ పెర్ఫార్మెన్స్ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఔత్సాహిక మహిళలకు 15 రోజుల పాటు పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు అలాగే నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించనున్నట్టు తెలిపారు. పరిశ్రమలకు రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా రుణ సహాయం కూడా ఇప్పించడం జరుగుతుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, అలీప్ కమిటీ సభ్యురాలు పద్మావతి, అన్నపూర్ణ, ప్రోగ్రామ్.కో ఆర్డినేటర్ భరత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడీకి.. ఓటీపీ ప్రాబ్లం



**అశ్వారావుపేట, -నవభూమి:** కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ శాఖాధికారులు చేపట్టిన ఫార్మర్ ఐడీ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. ఓటీపీ సమస్యతో అటు అధికారులు, ఇటు రైతులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఎయిర్‌టెల్ సిమ్‌కార్డు ఉన్న రైతులకు మాత్రమే రెండో ఓటీపీ రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఫలితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేక ఏఈవోలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఫార్మర్ ఐడీ ఉంటేనే కేంద్ర ప్రభుత్వం అమలుచేసే వ్యవసాయ సంక్షేమ పథకాలు వర్తిస్తాయి.ఈ విషయంపై అధికారులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతుల నుంచి ఆశించిన మేర స్పందన లభించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 21.44 శాతం మాత్రమే ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యింది. ఇందులో ఖమ్మం జిల్లా 39.93 శాతంతో మొదటిస్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 2.55 శాతంతో చివరి స్థానంలో ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 29.92 శాతంతో 7వ స్థానంలో నిలిచింది.కేంద్ర ప్రభుత్వం ప్రజలకు జారీ చేసిన ఆధార్ కార్డు తరహాలోనే రైతులకు కూడా 11 అంకెలతో కూడిన గుర్తింపు కార్డు జారీ చేసేందుకు నిర్ణయించింది. ఇందుకు గాను రైతులు, భూముల వివరాలతో కూడిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ బాధ్యతలను వ్యవసాయ శాఖకు అప్పగించింది. వ్యవసాయాధికారులు ఈ ప్రక్రియను మే 5వ తేదీన ప్రారంభించారు.. కానీ.. ఆశించిన స్థాయిలో రైతుల నుంచి స్పందన కనిపించడం లేదు.వేధిస్తున్న ఓటీపీ సమస్య..కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకంతోపాటు ఇతర కేంద్ర వ్యవసాయ పథకాలకు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేసింది. వ్యవసాయరంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలనే ప్రధాన సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టింది. ఇప్పటికే పీఎం కిసాన్ సమ్మాన్ కింద ఒక్కో రైతుకు రూ.6 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నది.రైతు పథకాల్లో ఎటువంటి అక్రమాలకు చోటులేకుండా నేరుగా రైతులకే అందేలా ఫార్మర్ ఐడీ అందించాలని నిర్ణయించింది. రైతు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కావడానికి అతడికి సంబంధించిన మొబైల్‌కు ఓటీపీలు వస్తాయి. యాప్‌లోకి ప్రవేశించేందుకు ఒక ఓటీపీ వస్తుంది. రైతు పాస్‌బుక్ నిర్ధారణకు రెండో ఓటీపీ రావాల్సి ఉంటుంది. ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతోంది.

## ప్రభుత్వ పాఠశాలలో

# విలువలతో కూడిన విద్య: విద్యుత్ శాఖ ఎస్ఇ





**తల్లాడ, నవభూమి, జూన్ 17:** తల్లాడ మండలంలోని అన్నారు గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందని, తన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదటానికి ఎంతో ప్రభుత్వ పాఠశాల ఉపకరిచ్చిందని ఖమ్మం ఎస్ ఇ ఇ. శ్రీనివాస చారి అన్నారు ఈ సందర్భంగా స్కూల్ గురించి తనుమాట్లాడుతూ తన యొక్క ఊరుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తను చదువుకున్న పరిస్థితిని పిల్లలకి అర్థమయ్యే రీతిలో వివరించారు. కూర్చోవడానికి కనీస వసతులు కూడా ఆ రోజుల్లో ఉండే కావని కేవలం 10వ తరగతి క్లాస్ రూమ్ లో కింద కూర్చుని బల్లలు మాత్రమే ఉండేవని. తమ ఎంత తొందరగా పదో తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్తాము అని ఎదురుచూసే వాళ్ళమని. ఆయన ఈ సందర్భంగా పిల్లలతో తమ చిన్ననాటి చదువుకున్న విషయాల్ని పిల్లలతో పంచుకున్నారు. కానీ ఈరోజు ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్క విద్యార్థి గవర్నమెంట్ స్కూల్లో చదువుకోవాలని కోరారు. అప్పట్లో కనీసం బెంచీలు కూడా లేవని విద్యార్థులకు సరిపడా భవనాలు ఉపాధ్యాయులు లేకపోవడంతో శీతాకాలంలో సక్రమంగా తరగతులు జరిగేవి కావని అప్పట్లో మధుర నియోజకవర్గ స్థాయిలో పదో తరగతిలో 423 మార్కులకు తను రెండో ర్యాంకు సాధించాలని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అభివృద్ధి చెందాయని ప్రైవేట్ విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలలో బాగా తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివించడం వల్ల మన పిల్లలు మన కళ్ళ ఎదుటే ఉంటారని. వారి బాల్యాన్ని, మధుర జ్ఞాపకాలను, జ్ఞానం మానసంబంధాలను మెరుగుపడతాయని అణువణువునా అనుబంధం పెనివేసుకుంటుందని చదువును మించిన సంపద లేదని చెప్పారు అన్నారు గూడెం ఉన్నత పాఠశాలలో చదవడం వల్ల తాము ఉన్నత స్థాయికి ఎదగలిగామని ఎస్ఇ బాధ్యతలు రీత్యా బిజీగా ఉన్నప్పటికీ విద్యా సంవత్సరంలో ఏదో ఒక రోజు పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ సబ్జెక్టును బోధిస్తానన్నారు. ఈ సభలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బొజ్జ అప్పారావు మాట్లాడుతూ తాము ఏ స్థాయికి ఎదిగిన ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్య దోహద పడిందన్నారు.

ల్యాబ్ క్రీడా ప్రాంగణం వంటి మౌలిక సదుపాయాలతో పాటు అత్యంత ప్రతిభావంతులైన అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వల్ల పదో తరగతిలో పరీక్షా ఫలితాలు కూడా ఆశాజనకంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం కూడా పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ప్రభుత్వం దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభలో మొహమ్మదీయ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ పాషా, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఎన్ఎస్పి డిసి మాజీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, ధారా విష్ణు మోహన్ రావు, దారా శ్రీనివాసరావు, గోవిందు శ్రీనివాసరావు, ఆపతి వెంకట రామారావు, పిన్ని వెంకటనారాయణ, తదితరులు ప్రసంగించారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తోటా శ్రీనివాసరావు, ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ. 10 వేలు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , బడి పిల్లల తల్లిదండ్రులు, బడి పిల్లలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు

# జీతాలు అందజేయాలని ధర్నా

**జూలూరుపాడు, -నవభూమి:** గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలను తక్షణమే అందజేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో కలిసి మంగళవారం జూలూరుపాడు ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీఓ తులసీరామ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలను ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు గొర్రె తోక బెత్తడు అన్న చందంగా ఉన్నాయని, వాటిని కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్నారు. అడ్డ మీద కూలీలకి ఇస్తున్న వేతనం కూడా పంచాయతీ కార్మికులకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారుఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగస్తులు మాదిరిగానే ఎకౌంట్లో జమ చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ నేటికి ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. తక్షణమే కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాల్ని అందజేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే వారి అకౌంట్లో పంచాయతీలకు సంబంధం లేకుండా నెలనెలా వేతనాన్ని ఇవ్వాలన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాడుగా ఉన్న 51 జీఓని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులను రెండో పీఆర్‌సీ పరిధిలోకి తీసుకురావాలని, ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని కోరారు.పీఎఫ్, ఈఎస్ఐ చట్టాల అమలు చేయాలని, కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రూ.26 వేలు ఇవ్వాలని, కారోబార్లను, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్ ని రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు చెల్లించాలని, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నాగు, ప్రధాన కార్యదర్శి ధనవంతురావు, గౌరవాధ్యక్షుడు తంబర్ల లక్ష్మి ఈరు, ఉపాధ్యక్షుడు శిరంశెట్టి వినోద్, సహాయ కార్యదర్శి ఈరియా, కోశాధికారి విజయ, రజిని, మురళి, రాంబాబు, సుజాత, సేవ్య పాల్గొన్నారు.

